

# ప్రపంచ ఆర్థిక విహంగ వీక్షణం




ఆచార్య చుంచు సుబ్రహ్మణ్యం

# ప్రపంచ ఆర్థిక విహంగ వీక్షణం

ఆచార్య చుంచు సుబ్రహ్మణ్యం

# PRAPANCHA ARDHIKA VIHANGA VEEKSHANAM

**By**
**Prof. Ch.Subrahmanyam**

| | | |
|---|---|---|
| First Impression | : | **April, 2012** |
| Copies | : | **1,000** |
| Price | : | **Rs. 250/-** |
| Second Impression | : | **August, 2012** |

**Copy Right by the Author**

Printers :
**Annapurna Publications**
5-20, Main Raod
Gopalapatnam
Visakhapatnam - 27.
Ph : 2574979

**Copies available with :**

**Ch.Nirmala**
D.No: 6-1-4/22, Flat D-2,
Sai Satya Residency,
Chinna Waltair,
Visakhapatnam - 530017
Mobile No: 9440647014.

# విషయ సూచిక


నా మాట

ముందుమాట

ఉపోద్ఘాతం

కవితలు 01

1. భావ దారిద్ర్యం 03
2. భారత దర్శనం 04
3. చంద్రోదయం 06
4. వారసులు 09
5. ఒంగోలు వీరులు 10

**చారిత్రక నేపథ్య వ్యాసాలు**

1. 1930 ఆర్థిక మాంద్యం తర్వాత జరిగిన ప్రపంచ ఆర్థిక పరిణామాలు: ఒక చారిత్రక పరిశీలన 13
2. అరబ్బు చైతన్య ఉద్యమాలు – నియంతల పతనం 41
3. ఐక్యరాజ్య సమితి 47
4. గాంధీ గిరి – భారతదేశ పునరుజ్జీవం 56
5. బ్రిక్స్ దేశాలు వాటి ప్రాముఖ్యత 64
6. ఐరోపా సమాఖ్య 72
7. జి–20 దేశాలు 77
8. దక్షిణాసియా ప్రాంతీయ సహకార మండలి 83
9. ప్రత్యామ్నాయ శక్తిగా అణు విద్యుత్ 87

**సామాజిక–రాజకీయ నేపథ్య వ్యాసాలు**

10. సమాజంలోని అసమ్మిళిత (ఎక్స్‌క్లూడెడ్) వర్గాల్ని ప్రధాన స్రవంతిలో సమ్మిళితం (ఇన్‌క్లూజన్) చేయడం 95

11. కనుమరుగవుతున్న ఆడ శిశువులు – ఒంటరవుతున్న యువకులు 101
12. అణు విద్యుత్ – ప్రమాద పరిహార చట్టం – ఒక పరిశీలన 110
13. వాతావరణ మార్పు : కోపెన్‌హెగెన్ అంగీకారం – ఒక పరిశీలన 115

**ఆర్థిక నేపథ్య వ్యాసాలు**

14. సూక్ష్మ ఋణాలు – స్వయం సహాయక బృందాలు 129
15. డెమోగ్రాఫిక్ డివిడెండ్ 136
16. అభివృద్ధి చెందిన దేశాల్లో క్షీణిస్తున్న ఆర్థికవృద్ధి – పెరుగుతున్న ఋణ భారం 141
17. చైనా ఆర్థిక పురోగమనం : ఒక పరిశీలన 147
18. సంధి యుగంలో ప్రపంచం 156
19. వృద్ధి ఘనం – దరిద్రంలో జనం 163
20. ఆహార భద్రత – ప్రభావితం చేసే అంశాలు 168
21. అమెరికా ఐరోపా దేశాల్లో పెరుగుతున్న ఋణ భారం – దీర్ఘ కాలం కొనసాగే ప్రపంచ ఆర్థిక తిరోగమనం 182
22. దేశాభివృద్ధి – మానవ వనరుల ఆవశ్యకత 186
23. మరలా వెలుగు చూస్తున్న మార్క్సిజం 195
24. తిరిగి విస్తరిస్తున్న ఆర్థిక జాతీయ వాదం 199
25. ప్రపంచ ఆర్థిక సంక్షోభం – భారతదేశంపై దాని ప్రభావం 206
26. ఆహార అభద్రత ఇంకెన్నాళ్ళు 214
27. సృజన – నైపుణ్యం 218
28. Indian Economic Growth Prospects and Fault lines 220
29. The Sovereign Debt Crisis of the Developed West and its Fallout 227
30. The World Economic Crisis and its Impact on Developing Countries 234

అనుబంధం 247

విశ్వ ప్రేమ ప్రదాతకి

అద్భుత ప్రేమతో

అంకితం

# నా మాట

2007–2009 మధ్య కాలంలో సంభవించిన ఆర్థిక సంక్షోభం ప్రపంచాన్ని అన్ని విధాలా కుదిపివేసింది. అప్పటి వరకు ఆచరించిన సిద్ధాంతాల డొల్లతనం బహిర్గతమయ్యింది. ఈ క్రమంలో నూతన విధానాల కోసం, సిద్ధాంతాల కోసం అన్వేషణ జరుగుతున్నది. జాతీయ, అంతర్జాతీయ పత్రికా రంగంలో వీటిపై వాడివేడి చర్చ జరుగుతున్నది. ఈ విషయాలపై ఆంగ్ల భాషలో విశ్లేషణ చేయడం అంత ప్రయోజనాన్ని చేకూర్చేదిగా అనిపించలేదు. ఎందుకంటే ఎంతోమంది సమర్ధవంతులైన ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషకులు అంతర్జాతీయంగా నిరంతరం ఆంగ్ల భాషలో తమ విశ్లేషణలు చేస్తూనే వున్నారు. నేను అంతకంటే గొప్పగా విశ్లేషణ చేయలేకపోవచ్చు. కానీ ఆంగ్ల భాషను అవగతం చేసుకోలేని 80 శాతం మంది తెలుగు ప్రజలకు యీ విషయాలు ఎలా తెలియజేయాలా అని నాలో నేనే మధనపడేవాడిని. ఆ సందర్భంలో రామచంద్రగుహ గారు రాసిన వ్యాసం 'ద్విభాష పరిజ్ఞానం అవసరం' నాకు మార్గనిర్దేశం చేసింది. ద్విభాషా సాహిత్య పాండిత్యం కలవారు ఆంగ్ల భాషలోని వివిధాంశాలను సేకరించి మాతృభాషలో చెప్పడం ఎంతో అవసరమని ఆయన తెలియజేసారు. ఇంకా మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్‌ఠాగూర్ మొదలైనవారు అలా ఆంగ్ల భాషలో క్రోడీకరించిన విషయాలపై మాతృభాషలో వ్యాసాలు రాసి స్వాతంత్ర్య మహా సంగ్రామానికి భారత ప్రజల్ని సంసిద్ధుల్ని చేసారని రామచంద్రగుహ తెలియజేసారు. ఇది నాకు దిశానిర్దేశం చేసిందని భావించాను.

ఇక నేను ఆలస్యం చేయకుండా 2008 నుండి ప్రపంచ ఆర్థిక సంక్షోభం, దాని పర్యవసానాల గురించి తెలుగుభాషలో రాజకీయార్థిక వ్యాసాలు రాయడం మొదలుపెట్టాను. మొదటగా నేను ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, వార్త, తెలుగు విద్యార్థి పత్రికల సంపాదకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారు నా వ్యాసాలను ప్రచురించకపోతే నేను వాటిని తెలుగు ప్రజలకు అందించగలిగేవాడిని కాదు. అదీకాక యీ వ్యాసాలను ఒక పుస్తక రూపంలోకి తీసుకువస్తే మంచిదనిపించింది. ఎన్నో

లక్షల మంది విద్యార్థులు ఉద్యోగార్థమై పోటీ పరీక్షలు రాస్తుంటారు. ఆ పోటీ పరీక్షలు యెక్కువగా ఆర్థిక విషయాలపై కేంద్రీకరింపబడి వుంటాయి. అందుకని అన్ని వ్యాసాలూ ఒకే చోట దొరికితే వారికి కొంత ప్రయోజనం చేకూరుతుందని ఆశించి యీ పుస్తకం ప్రచురించడానికి పూనుకొన్నాను.

పరిశోధకుడిగానూ, ఆర్థిక విషయాల పఠనంలోనూ నాకు తోడు నీడగా వున్న ఆచార్య ఆర్.ఎమ్.మోహనరావుగారు, విశ్రాంతాచార్యులు, అనువర్తిత అర్థశాస్త్ర విభాగం, ఆంధ్రవిశ్వకళాపరిషత్ వారికి చాలా ఋణపడి వున్నాను. ఇంకా ఆచార్య డి.హరినారాయణ, మాజీ సంచాలకులు, దూరవిద్యా కేంద్రం, ఆంధ్రవిశ్వకళాపరిషత్ మరియు ప్రస్తుతం గీతం యూనివర్శిటీ ఉప-ఉపకులపతిగా వున్న వీరు ఆర్థిక విషయాల విశ్లేషణలో సలహాలనిచ్చి నా అభివృద్ధిని నిరంతరం కాంక్షించి, అడగ్గానే యీ పుస్తకానికి ముందు మాట రాసిచ్చి ప్రోత్సహించినందుకు వారికి సర్వదా కృతజ్ఞుడ్ని. ఆచార్య ఎన్. సుబ్బారావు గారు, వాణిజ్య శాస్త్ర విభాగం, దూరవిద్యా కేంద్రం, ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఈ వ్యాసాలను సమగ్రంగా పరిశీలించి అమూల్యమైన సలహాలనిచ్చి సహాయపడినందుకు వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. నా వ్యాసాలను తెలుగులో టైపు చేసి పెట్టి, తెలుగు నుడికారాల్ని దిద్ది నాకు యెంతగానో సహకరించిన డా॥మత్తేచంద్రశేఖర్, తెలుగు విభాగం, ఆంధ్రవిశ్వకళాపరిషత్ నాకు చిరస్మరణీయుడు. అలాగే వి.దేవానంద్, కంప్యూటర్ ప్రోగ్రామర్, దూరవిద్యా కేంద్రం, ఆంధ్ర విశ్వకళాపరిషత్ అంతర్జాలాన్ని శోధించి నాకు కావలసిన సమాచారాన్ని అందించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**ఆచార్య చుంచు సుబ్రహ్మణ్యం**

**విశాఖపట్నం,**

**05-04-2012.**

# ముందు మాట

చరిత్ర పునరావృతమవుతుందనడానికి నేటి జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక విధానాల పోకడలు నిదర్శనమని భావించవచ్చు. గత శతాబ్ది 90వ దశకంలో కమ్యూనిజం, సోషలిజం గతించిపోయే నేపథ్యంలో ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణలు యే దేశ ఆర్థిక విధానాలనైనా శాసించాయని చెప్పవచ్చు. ఆర్థిక శాస్త్రవేత్తలలో కూడా యిదే రకమైన ఏక విధానం ప్రతిబింబించింది. ఈ విధానాలను వ్యతిరేకించే దేశం గానీ, ఆర్థికవేత్తలు గానీ ముందుకు రాలేకపోయారని చెప్పవచ్చు. కమ్యూనిస్టు దేశమైన చైనా కూడా యీ సరళీకరణ విధానాలనే అవలంభించింది. పది, పదిహేను సంవత్సరాలపాటు ప్రపంచ వ్యాప్తంగా నిరాటంకంగా సాగిన యీ పోకడల్లోని డొల్లతనం 2007 లో అమెరికాలో సంభవించిన 'సబ్‌ప్రైమ్' సంక్షోభం రూపంలో బయటపడి, అంతర్జాతీయ వ్యాపారం ద్వారా నలుదిశలకు వ్యాపించి ప్రపంచ ఆర్థిక సంక్షోభానికి దారి తీసింది.

ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాల వ్యతిరేక ప్రభావాలు కాలక్రమంలో తేటతెల్లమైన నేపథ్యంలో పూర్వపు కమ్యూనిస్టు, సోషలిస్టు సిద్ధాంతాలు మరలా పనికొస్తాయా? అనే ఆలోచనలకు పునరుత్తేజాన్ని కలిగించింది. ఒక ఇటలీ రాజు "25 సంవత్సరాల లోపు వయస్సు వున్నవారు సోషలిస్టులు కాకపోతే వారికి హృదయం లేనట్లే. అలా కాక అటువంటి వారు 25 సంవత్సరాల వయస్సు దాటినా యింకా సోషలిస్టులుగా కొనసాగితే వారికి బుర్ర లేనట్లే" అని చెప్పాడు. అలా ఒకప్పుడు అతివాద ఆలోచనలతో ఆర్థిక శాస్త్రాన్ని శోధించి, విశ్లేషించిన శాస్త్రవేత్తలు పునః ప్రభావితులై ఆర్థిక విషయాలను లోతుగా మరలా విశ్లేషించడం మొదలుపెట్టారు.

ఆచార్య చుంచు సుబ్రహ్మణ్యం ఈ కోవకు చెందినవారే. పదిమందికీ వుపయోగపడాలనే తపనతో ఈయన తపించిపోయేవారు. వెనుకబడిన ప్రకాశం జిల్లాలో పుట్టి, గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి, కుటుంబ కారణాలరీత్యా పాఠశాల విద్యనభ్యసించలేక వ్యవసాయాన్ని వృత్తిగా స్వీకరించారు. కానీ మార్క్సిజంపై అభిమానాన్ని పెంచుకొని, మార్క్స్ 'క్యాపిటల్' చదవాలనే జిజ్ఞాసతో 17 సంవత్సరాల వయస్సులో ఓనమాలు దిద్ది, పట్టుదలతో చదివి, కేవలం రెండు సంవత్సరాల కాల వ్యవధిలో మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులయ్యారు. మరింత పట్టుదలతో చదువుకొని

ఆంధ్రవిశ్వకళాపరిషత్‌లో అర్ధశాస్త్రంలో ఎం.ఏ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. తర్వాత వీరి చూపు పరిశోధన మీద పడింది. పర్యవసానంగా వ్యవసాయ అర్ధశాస్త్రంలో పిహెచ్.డి పూర్తి చేసి, అదే విభాగంలో అధ్యాపక వృత్తిని చేపట్టారు. ఆర్ధిక విషయాలను, పోకడలను తనలోనే యిముడ్చుకోలేక తోటి తెలుగు ప్రజలతో పంచుకోవాలన్న జిజ్ఞాసతో రాసిందే యీ 'ప్రపంచ ఆర్ధిక విహంగ వీక్షణం'.

సాధారణంగా లోతైన ఆర్ధిక విషయాలను అర్ధశాస్త్ర సంబంధమైన జర్నల్స్‌లోనే ప్రచురించేవారు. కానీ వీరు సామాన్య ప్రజలకు అర్ధమయ్యే రీతిలో తెలుగు భాషలో విశ్లేషణలు చేసి వ్యాసాలను రచించారు. అటువంటి వ్యాసాలను ప్రాంతీయ భాషా పత్రికలలో ప్రచురించడం తప్పు అనే సాధారణ ఆలోచనకు భిన్నంగా, తాను నమ్మిన సిద్ధాంతానికి అనుగుణంగా చక్కటి సమాచారంతో కూడిన అద్భుతమైన విశ్లేషణలతో సాధారణ శైలిలో వివరించిన ఆచార్య సుబ్రహ్మణ్యం అభినందనీయుడు. మార్క్సిజాన్ని 'చారిత్రక గతితార్కిక భౌతికవాదం' అంటారు. అందుకు అనుగుణంగా వీరు రాసిన వ్యాసాలు కేవలం ఆర్ధిక విషయాలకే పరిమితం కాకుండా చారిత్రక, సామాజిక, రాజకీయ నేపథ్యంతో విశ్లేషించగలగడం ముదావహం.

ఉరకలెత్తుతున్న వయస్సులో విప్లవ భావాలూ, మూర్తీభవించిన దేశభక్తి, పేదవారిపై అభిమానం వీరు రాసిన కవితలలో ఉత్తేజభరితంగా ప్రతిఫలించాయి. ముఖ్యంగా 'ఒంగోలు వీరులు' అనే కవితలో ఒంగోలు ప్రాంత ప్రజల మనోభావాల వర్ణన ఆ జిల్లాలో పుట్టి పెరిగి, ఎక్కడెక్కడో వున్న అందరి మనస్సులకి ఒక పులకరింతగా చెప్పుకోవచ్చు. ఆర్ధిక విషయాల విశ్లేషణపై పట్టు, అవగాహన పెంచుకోవాలనుకొనే విద్యార్థులు, పరిశోధకులు, తోటి సహచరులే కాక సామాన్య పాఠకులు కూడా యీ 'ప్రపంచ విహంగ వీక్షణం'ను చదవవచ్చు. అంతేకాక విషయాలను తెలుసుకోగోరే వారు యెవరైనా యీ పుస్తకాన్ని మనసుపెట్టి వీక్షించమని ప్రార్ధన. ఈ పుస్తకంలో రాసిన విషయాలను పునశ్చరణ చేయదలుచుకోలేదు. ఎందుకంటే యీ పుస్తకాన్ని దర్శించిన తర్వాత సారాంశం యేమిటో మీకే అవగతమవుతుందని నా ప్రగాఢ విశ్వాసం.

**విశాఖపట్నం,** **ఆచార్య డి.హరినారాయణ**

**తేది:09-04-2012.**

# ఉపోద్ఘాతం

అర్ధశాస్త్ర పితామహుడైన 'ఆడంస్మిత్' కాలంలో ఆర్థిక విషయాల్ని రాజకీయార్థిక (పొలిటికల్ ఎకానమీ) విశ్లేషణ ద్వారా చెప్పేవారు. ఇంకొక ప్రముఖ ఆర్థికవేత్త 'ఆల్ఫ్రెడ్ మార్షల్' కాలం నుండి ఆర్థిక విషయాల్లో ఉపాంత (మార్జినల్) విశ్లేషణ ప్రాముఖ్యత సంతరించుకొని కలన గణితాన్ని (కాలుక్యులస్‌ని) విస్తారంగా వాడటం జరిగింది. కాలక్రమంలో యింకా సంక్లిష్టమైన గణిత సమీకరణాల్ని, నమూనాల్ని (మోడల్స్) ఆర్థిక విషయాల విశ్లేషణలో వినియోగించడం జరిగింది. కానీ యీ సమీకరణాల్లో, నమూనాల్లో వినియోగించే అంశాలు ముందుగా నిర్ణయింపబడి వాస్తవ పరిస్థితుల్ని ప్రతిబింబించక విశ్లేషణకు, సమాజానికి అంతరాలు పెంచాయని విమర్శించడం జరిగింది. ఫలితంగా ఆర్థిక విషయాల విశ్లేషణలో గణిత సమీకరణాలు, నమూనాల వినియోగంపై పునరాలోచన జరుగుతున్నది.

ఆర్థికశాస్త్రంలో నోబుల్ బహుమతి పొందిన 'జోసెఫ్ స్టిగ్లిట్జ్' చెప్పిన సమాచార లభ్యతలో వున్న 'అసౌష్టవం' (అసిమెట్రీ) ప్రతిపాదనలు యీ సందర్భంగా ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. వినియోగదారుడు/పెట్టుబడిదారుడు తీసుకొనే నిర్ణయాల హేతుబద్ధత సంపూర్ణ సమాచార లభ్యతపై ఆధారపడి వుంటుంది. అలా 'స్టిగ్లిట్జ్' చెప్పిన సమాచార అసిమెట్రీ వల్ల అటువంటి నిర్ణయాలు హేతుబద్ధంగా విశ్లేషణ చేయబడక వినియోగదారులు/పెట్టుబడిదారులు మంద మనస్తత్వంతో సాధారణంగా అందరూ అనుసరించే నిర్ణయాలనే అనుసరిస్తుంటారని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ఉదాహరణకు యీ మంద మనస్తత్వం కంపెనీల వాటాల్ని కొనుగోలుచేయడంలోనూ, గృహ ఋణాల వంటి అప్పులివ్వడంలోనూ ప్రస్ఫుటంగా కనిపించినట్లు చెబుతున్నారు. ఈ మంద మనస్తత్వాన్నే అమెరికా 'ఫెడరల్ రిజర్వ్' మాజీ అధ్యక్షులు 'అలాన్ గ్రీన్‌స్పాన్' అసంబద్ధ అత్యుత్సాహం (ఇర్రేషనల్ ఎగ్జూబరెన్స్)గా వర్ణించారు.

ఈ అసంబద్ధ అత్యుత్సాహం 2007-09 మధ్య కాలంలో సంభవించిన ప్రపంచ ఆర్థిక సంక్షోభానికి మూల కారణమని చెప్పడం జరిగింది. ఆర్థిక విషయాల విశ్లేషణకు వినియోగించే గణిత సమీకరణాలు, నమూనాలు యిటువంటి మంద మనస్తత్వాన్ని ప్రతిబింబించడం లేదని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ఫలితంగా ఆర్థిక

విషయాలతోపాటు మనస్తత్వ శాస్త్రాన్ని జోడించి మానవ ప్రవర్తన (బిహేవియరల్ ఎకనమిక్స్) పై పరిశోధనలు విస్తరింపచేసారు. దీనివల్ల తెలిసిందేమిటంటే మానవ ప్రవర్తన కేవలం ఆర్థిక విషయాల వల్లే ప్రభావితం కాదనీ, యితర చారిత్రక, సామాజిక, రాజకీయాంశాలు కూడా మానవ ప్రవర్తనను నిర్దేశిస్తాయని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. అమెరికాలో వచ్చిన ఆర్థిక సంక్షోభానికి ఆ దేశ ప్రధాన విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన వ్యాపార నిపుణులకు యిటువంటి సామాజిక దృక్పథం లోపించడం వల్ల వారు లాభ నష్టాల పట్టికల విశ్లేషణకే పరిమితమయ్యారని విమర్శించడం జరిగింది. అందువల్ల వీరు మంద మనస్తత్వం కలిగి అనతికాలంలోనే త్వరితగతిన లాభాలార్జించాలన్న తపనతో దీర్ఘకాల సామాజిక ప్రయోజనాలను అశ్రద్ధ చేసి ఎక్కువ రిస్క్‌తో కూడిన పెట్టుబడులు పెట్టి ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టారని విమర్శించడం జరిగింది. ఈ పరిణామం నేపథ్యంలో రాజకీయార్థిక (పొలిటికల్ ఎకానమీ) విశ్లేషణ మరలా ప్రాముఖ్యత సంతరించుకొన్నది. ఆ కారణం వల్ల 2008 లో సంభవించిన ఆర్థిక సంక్షోభం, దాని పర్యవసానాల గురించి విశ్లేషించడానికి ప్రయత్నించి ఆ నేపథ్యంలో కొన్ని రాజకీయార్థిక వ్యాసాలు రాయడం జరిగింది. ఈ వ్యాసాలలో ఆర్థిక విషయాల విశ్లేషణలే ప్రధాన భూమిక పోషించినప్పటికీ, విషయ సౌలభ్యం కోసం వాటిని చారిత్రక, సామాజిక – రాజకీయ, ఆర్థిక నేపథ్యాలుగా వర్గీకరించడం జరిగింది.

ప్రారంభంలో చారిత్రక నేపథ్య వ్యాసాలను పొందుపరచడం జరిగింది. ఇందులో ప్రారంభ వ్యాసం '1930 ఆర్థిక మాంద్యం తర్వాత జరిగిన ప్రపంచ ఆర్థిక పరిణామాలు: ఒక చారిత్రక పరిశీలన'లో 1930 లో సంభవించిన ఆర్థిక మాంద్యం నుండి మొదలుపెట్టి నేటి వరకు జరిగిన ఆర్థిక పరిణామాల గురించి వివరించడం జరిగింది. ఆ మాంద్యం నివారణకు చెప్పిన 'కీన్స్ ప్రతిపాదనలు', తర్వాత వచ్చిన నయా ఉదారవాదుల ప్రతిపాదనలు, అమెరికా, ఐరోపా సమాఖ్య, చైనా, ఇండియా, యితర తూర్పు, ఆగ్నేయాసియా దేశాల్లో జరిగిన పరిణామాల గురించి వివరించడం జరిగింది. తర్వాత 'అరబ్బు చైతన్య ఉద్యమాలు–నియంతల పతనం' అనే వ్యాసంలో అరబ్–ఇజ్రాయేల్ దేశాల మధ్య నెలకొన్న సంఘర్షణ కారణంగా అరబ్బుల్లో

మతఛాందస భావాలు పెరిగి నియంతలు రాజ్యమేలడంతో చైతన్య ఉద్యమాల ద్వారా ఆ నియంతలు పతనమైన పరిణామాల గురించి వివరించడం జరిగింది.

'ఐక్యరాజ్య సమితి' అన్న వ్యాసంలో ఐక్యరాజ్య సమితి నిర్మాణం, జనరల్ అసెంబ్లీ, భద్రతా మండలి నిర్వహణా విధానం, భద్రతా మండలి సంస్కరణల గురించి వివరించడం జరిగింది. 'గాంధీగిరి-భారతదేశ పునరుజ్జీవం' అన్న వ్యాసంలో లంచగొండితనం నిర్మూలనపై అన్నాహజారే సాగిస్తున్న ఉద్యమం, గాంధీగిరి మార్గం అనుసరించవలసిన ఆవశ్యకత మొదలైన విషయాల గురించి చర్చించడం జరిగింది. 'బ్రిక్స్ దేశాలు-వాటి ప్రాముఖ్యత' అన్న వ్యాసంలో బ్రిక్స్ దేశాలంటే యేవి, అవి అభివృద్ధి పథంలో ఎలా ముందుకు దూసుకెళ్తున్నాయో వివరించడం జరిగింది. 'ఐరోపా సమాఖ్య' అన్న వ్యాసంలో ఆ సమాఖ్య యెలా యేర్పడింది, వారి ఉమ్మడి కరెన్సీ 'యూరో' గురించి చర్చించడం జరిగింది. బ్రిటన్ ఐరోపా ద్రవ్య సమాఖ్య 'యూరో'లో చేరడాన్ని నాటి బ్రిటన్ ప్రధాని మార్గరెట్ థాచర్ వ్యతిరేకించారు. 'ఇది ఉన్నత వర్గాల మధుర స్వప్నం, వాస్తవ పరిస్థితులు అందుకు వ్యతిరేకంగా పనిచేసి, ఆ స్వప్నం భగ్నమవుతుంద'ని 'స్టేట్ క్రాఫ్ట్' అనే పుస్తకంలో 'థాచర్' వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఐరోపా సమాఖ్యలో యిటీవల జరుగుతున్న పరిణామాల గురించి చర్చించడం జరిగింది.

'జి-20 దేశాలు' అనే వ్యాసంలో జి-7 అభివృద్ధి చెందిన దేశాల కూటమి ప్రాధాన్యత తగ్గుతున్న నేపథ్యంలో జి-20 దేశాల ఆవిర్భావం, ఆ సమావేశాల ప్రాముఖ్యత, అది యెదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావించడం జరిగింది. 'దక్షిణాసియా ప్రాంతీయ సహకార మండలి' అన్న వ్యాసంలో దక్షిణాసియా ఉపఖండంలో ప్రాంతీయ సహకారం కోసం ఆ దేశాలు చేస్తున్న ప్రయత్నాలు, అడ్డంకుల గురించి వివరించడం జరిగింది. నేటి ప్రపంచంలో హరిత స్థూల జాతీయోత్పత్తి అన్న భావన ప్రాధాన్యతను సంతరించుకొంటున్నది. నేడు ఉత్పత్తవుతున్న స్థూల జాతీయోత్పత్తి యెక్కువగా బొగ్గు, పెట్రోల్, డీజిల్ వంటి కార్బన్ ఇంధనాల్ని వినియోగించడం ద్వారా జరుగుతున్నదనీ, అందువల్లే యీ స్థూల జాతీయోత్పత్తిని కార్బన్ జాతీయోత్పత్తిగా పిలుస్తున్నారు. ఈ కార్బన్ ఇంధనాల వల్ల భూతాపం (గ్లోబల్

వార్మింగ్) పెరుగుతున్నదనీ, ప్రత్యామ్నాయంగా కార్బన్ లేని అణు శక్తి, సౌర, పవన విద్యుత్ వంటి హరిత ఇంధనాల్ని వాడి 'హరిత స్థూల జాతీయోత్పత్తి' శాతాన్ని పెంచాలని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే 'ప్రత్యామ్నాయ శక్తిగా అణు విద్యుత్' అనే వ్యాసం రూపుదిద్దుకొంది.

రెండో విభాగంలో సామాజిక–రాజకీయ నేపథ్య వ్యాసాలను పొందుపర్చడం జరిగింది. అందులో మొదటిగా నోబుల్ బహుమతి గ్రహీత 'అమార్త్యసేన్' ఆర్థిక ప్రక్రియలో ప్రజలందరూ పాల్గొంటేనే సంపద అందరికీ పంచబడి సమతతో కూడిన ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. 'సమాజంలోని అసమ్మిళిత (ఎక్స్‌క్లూడెడ్) వర్గాల్ని ప్రధాన స్రవంతిలో సమ్మిళితం (ఇన్‌క్లూజన్) చేయడం' అన్న వ్యాసంలో సమ్మిళిత వృద్ధి భావన రూపుదిద్దుకొన్నది. ఈ వ్యాసంలో అసమ్మిళిత వర్గాలు ప్రధాన స్రవంతిలో ఎలా సమ్మిళితం చేయబడతారో వివరించడం జరిగింది. 'కనుమరుగవుతున్న ఆడ శిశువులు–ఒంటరవుతున్న యువకులు' అన్న వ్యాసంలో ఆడ శిశువుల భ్రూణ హత్యలు, స్త్రీ, పురుష నిష్పత్తిలోని వ్యత్యాసాలు, పర్యవసానాలు, కుటుంబ వ్యవస్థ పరిరక్షణ మొదలైన విషయాలపై విపులంగా చర్చించడం జరిగింది. 'అణు విద్యుత్ – ప్రమాద పరిహార చట్టం – ఒక పరిశీలన' అనే వ్యాసంలో భారత పార్లమెంటు ఆమోదించిన అణు పరిహార చట్టం గురించి, దాని పర్యవసానాల గురించి వివరించడం జరిగింది. 'వాతావరణ మార్పు – కోపెన్‌హేగెన్ అంగీకారం – ఒక పరిశీలన' అన్న వ్యాసంలో గ్రీన్‌హౌస్ వాయువులు ఎలా విడుదలవుతున్నాయి, అవి ఏవిధంగా భూతాపాన్ని పెంచి వాతావరణంలో పెను మార్పులకి ఎలా దోహదపడుతున్నాయో వివరించడం జరిగింది.

మూడో విభాగంలో ఆర్థిక నేపథ్యం ప్రధానంగా కలిగిన వ్యాసాలను పొందుపర్చడం జరిగింది. మొదటిగా బంగ్లాదేశ్ ఆర్థికవేత్త 'మహమ్మద్ యూనస్'చే ప్రారంభింపబడిన గ్రామీణ బ్యాంకు, స్వయం సహాయక బృందాలు, సూక్ష్మ ఋణాల ప్రాధాన్యత, వాటి అమలులో లోటుపాట్లు 'సూక్ష్మ ఋణాలు–స్వయం సహాయక బృందాలు' అనే వ్యాసంలో వివరించడం జరిగింది. దీని తర్వాత 'డెమోగ్రాఫిక్ డివిడెండ్' అనే వ్యాసంలో ఇండియా లాంటి ఆసియా దేశాల్లో 60 శాతం మించి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1228**

* * *